జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం, మే 6 2025 www.prajajyothinews.com పేజీలు :10



# తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 05(ప్రజాజ్యోతి):** గీత కార్మికునికి తీవ్ర గా యాలైన ఘటన మద్దిరాల మండలం పోలుమల్ల గ్రామానికి చెందిన రాగిరి ఎల ్లయ్య గౌడ్ ఆదివారం సాయంత్రం రోజు మాదిరిగా తాడిచెట్టు ఎక్కగా ఒక్కసారిగా గాలి దుమారం రావడంతో తాటి చెట్టు పైనుంచి కింద పడ్డ సంఘటన ఆలస్యం గా వెలుగులోకి వచ్చింది. రాగిరి ఎల్లయ్య గౌడ్ వయసు 62 సంవత్సరాలు (వృత్తి గీత కార్మికుడు)






## భూ భారతి చట్టంలో భూ సమస్యలు

# ఆర్డీఓ ఆద్వర్యంలో పరిష్కారం

**గరిడేపల్లి,మే 05(ప్రజా జ్యోతి):** ధరణి చట్టం ఉన్నప్పుడు ఏమైనా భూ సమస్యలు ఉంటే సివిల్ కోర్టు కు వెళ్లాల్సిన వచ్చేదని కానీ భూ భారతి చట్టంతో భూ సమస్యలు ఏమైనా ఉంటే ఆర్డీఓ ఆద్వర్యంలో పరిష్కారం అవుతాయని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు.సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని రాయినిగూడెంలో ఎమ్మార్వో బండ కవిత,తాళ్ళ మల్కాపురంలో డిఎఓ ఎన్. రాజేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూ భారతి రెవిన్యూ సదస్సులకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్టుగా గరిడేపల్లి మండలాన్ని ఎంచుకోవడం జరిగిందని అన్నారు.భూ సమస్యలు ఏమైనా ఉంటే దరఖాస్తు పెట్టుకుంటే ఆర్డిఓ ఆధ్వర్యంలో పరిష్కారం అవుతాయని అన్నారు.భూ భారతి చట్టం ద్వారా కొన్ని సమస్యలు తహసిల్దార్ ఆధ్వర్యంలో, మిగతావి ఆర్డీఓ ఆద్వర్యంలో జరుగుతాయని ఒకవేళ అక్కడ పరిష్కారం కానీ దరఖాస్తుల పరిష్కారం కలెక్టర్ ఆద్వర్యంలో జరుగుతాయని అన్నారు.సాదా

## గంజాయి అక్రమంగా రవాణా చేస్తే

# కఠిన చర్యలు తప్పవు

**- చందన దీప్తి ఐపీ ఎస్ .ఏసీపీ ఎస్ ఎన్ జావీద్**



భువనగిరి,రూల్ మే 5(ప్రజాజ్యోతి)సికింద్రాబాద్ పరిధిలో మరియు,ఖాజీ పేట్ పరిధిలో పట్టుకున్న భారీ గంజాయిని యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లోని తొక్కపూర్ గ్రామం లో ఉన్నటువంటి బైలర్ లో వేసి దహనం చేసినట్టు ఐపీ ఎస్ చందన దీప్తి తెలిపారు. ఈ సందర్భంగా ఐపీ ఎస్ మరియు ఏసీపీ ఎస్ ఎన్ జావీద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో మాధకద్రవ్యాల పై పోలీసులు కొరడా ఝులిపిస్తున్న విషయం,తెలిసిందే ఎక్కడి కక్కడ చెక్ పోస్టులు వేసి స్మగ్లర్ల ప్లాన్ ను విచిన్నం చేస్తున్నారు.అయితే ఈనేపథ్యంలో 2025 మే 1వ తేదీ నుండి 5 వరకు ప్రత్యేక డ్రైవ్ కింద స్వాధీనం చేసుకున్న,మాదకద్రవ్యాల మందులు మరియు సైకోట్రోపిక్ పదార్థాలను పారవేయడం" సందర్భంగా జి ఆర్ పి సికింద్రాబాద్ జిల్లా 2,010.135 కిలోల పొడి గంజాను 10,05,06,750/- కోట్లు, రూపాయల విలువ గల గంజాయి,ఆకు పొడిని పట్టుకున్నారు.సికింద్రాబాద్ పరిధిలో,74కేసులు నమోదు చేసి మే 5వ తేదీ సోమవారం, జి.ఆర్.పి,సికింద్రాబాద్ జిలా

## మైనర్లకు వాహనాలు

# ఇవ్వరాదు

**-సిఐ కైకూరి నాగరాజు**

**ద్విచక్ర వాహనాల తనిఖీలు**



## రైతులు శాస్త్రీయ పరిజ్ఞానంతో

# పంటలు పండించాలి

**చౌటుప్పల్, మే 5 ప్రజా జ్యోతి ) :** చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం రైతు వేదిక భవనంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగ రాజు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డీవో శేఖర్ రెడ్డి హాజరై మాట్లాడా రు..రైతులు శాస్త్రీయ పరిజ్ఞానంతో పంటలు పండించాలన్నారు. వరి సాగులోనూ పాక్షికంగా ఆరుతడి విధానం పాటించాలని పేర్కొన్నారు. యూరియా పురుగు మందుల వాడకాన్ని తగ్గించాలని రైతులకు సూచించారు.



# రైతులు శాస్త్రీయ పరిజ్ఞానంతో పంటలు పండించాలి : ఆర్డీఓ



**చౌటుప్పల్, మే 5 (ప్రజా జ్యోతి )** : చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం రైతు వేదిక భవనంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగ రాజు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డీవో శేఖర్ రెడ్డి హాజరై మాట్లాడారు..రైతులు శాస్త్రీయ పరిజ్ఞానంతో పంటలు పండించాలన్నారు. వరి సాగులోనూ పాక్షికంగా ఆరుతడి విధానం పాటించాలని పేర్కొన్నారు. యూరియా పురుగు మందుల వాడకాన్ని తగ్గించాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, పిఏసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,ఎంఆర్ఓ హరి కృష్ణ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గౌస్ ఖాన్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీను నాయక్ జన్మదిన వేడుకలు...



**మోతె మే 5( ప్రజా జ్యోతి )**సూర్యాపేట జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యులు బాణోత్ శ్రీను నాయక్ జన్మదిన వేడుకలు సోమవారం మండల కేంద్రంలో బీజేపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు...మండల కేంద్రంలో ముఖ్య నాయకుల సమక్షంలో కేకు కటింగ్ చేసి వేడుకలు నిర్వహించారు..అనంతరం పార్టీ సంస్థాగత కార్యక్రమలపై చర్చించుకున్నారు..ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శంకర్ నాయక్,సోమగాని సోమేశ్ గౌడ్,పెరుగు మధు,మైనంపటి శ్రీనివాస్ రెడ్డి,ధర్మారెడ్డి,రామచంద్రయ్య,సైద నాయక్,శ్రీకాంత పాల్గొన్నారు..

## పేదవాడికి , వరంగా మారిన సీఎం సహాయ నిధి



**మునుగోడు : మే5, (ప్రజా జ్యోతి )** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో లబ్ధిదారులకు చెక్కులు అందించడం జరిగింది సీఎం సహాయ నిధి నుండి మంజూరు అయినటువంటి చెక్కులను మునుగోడు పట్టణానికి చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు భీమన పల్లి సైదులు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాగర్ల లింగస్వామి యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు పాల్వాయి జితేందర్ రెడ్డి మాజీ సర్పంచులు మిర్యాల వెంకన్న పందుల నరసింహ మాజీ ఎంపీటీసీలు పందుల భాస్కర్ జిట్టగోని యాదయ్య మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి అన్వర్ సిల్క్ సంఘం అధ్యక్షులు సింగం గిరి మాజీ వార్డ్ మెంబర్ పందుల నరసింహ ఆరేళ్ల సైదులు జిట్టగోని సైదులు గ్రే గౌరీ దుబ్బ రవి దుబ్బ ప్రభాకర్ ఈద పవన్ ఉడుత సత్యనారాయణ పాల్గొన్నారు

## తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 05(ప్రజాజ్యోతి)**:గీత కార్మికునికి తీవ్ర గా యాలైన ఘటన మద్దిరాల మండలం పోలుమల్ల గ్రామానికి చెందిన రాగిరి ఎల్లయ్య గౌడ్ ఆదివారం సాయంత్రం రోజు మాదిరిగా తాడిచెట్టు ఎక్కగా ఒక్కసారిగా గాలి దుమారం రావడంతో తాటి చెట్టు పైనుంచి కింద పడ్డ సంఘటన ఆలస్యం గా వెలుగులోకి వచ్చింది. రాగిరి ఎల్లయ్య గౌడ్ వయసు 62 సంవత్సరాలు (వృత్తి గీత కార్మికుడు) ఆయనకు 62 సంవత్సరాలైనా కులవృత్తి మానకుండా తన వృత్తి ఆధారంగా చేసుకొని బ్రతుకుతున్న అతనికి ఒక్కసారిగా గాలి దుమారం రావడం తో కిందపడ్డారు. తన వృత్తిని నమ్ముకొని బ్రతుకుతున్న ఆయనకు ఇలాంటి సంఘ టన జరగడం కుటుంబాన్ని తీవ్రంగా బాధించింది. అతను తాడిచెట్టు పై నుంచి కింద పడ్డ కొద్దిసేపటికి చుట్టుపక్కన వాళ్ళు చూసి అతని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి కి తరలించారు.

# గంజాయి అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

### - చందన దీప్తి ఐపీ ఎస్ .ఏసీపీ ఎస్ ఎన్ జావీద్



**భువనగిరి,రూల్ మే 5(ప్రజాజ్యోతి)**సికింద్రాబాద్ పరిధిలో మరియు,ఖాజీ పేట్ పరిధిలో పట్టుకున్న భారీ గంజాయిని యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లోని తొక్కపూర్ గ్రామం లో ఉన్నటువంటి బైలర్ లో వేసి దహనం చేసినట్టు ఐపీ ఎస్ చందన దీప్తి తెలిపారు. ఈ సందర్భంగా ఐపీ ఎస్ మరియు ఏసీపీ ఎస్ ఎన్ జావీద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో మాధకద్రవ్యాల పై పోలీసులు కొరడా ఝులిపిస్తున్న విషయం,తెలిసిందే ఎక్కడి కక్కడ చెక్ పోస్టులు వేసి స్మగ్లర్ల ప్లాన్ ను విచిన్నం చేస్తున్నారు.అయితే ఈనేపథ్యంలో 2025 మే 1వ తేదీ నుండి 5 వరకు ప్రత్యేక డ్రైవ్ కింద స్వాధీనం చేసుకున్న,మాదకద్రవ్యాల మందులు మరియు సైకోట్రోపిక్ పదార్థాలను పారవేయడం" సందర్భంగా జి ఆర్ పి సికింద్రాబాద్ జిల్లా 2,010.135 కిలోల పొడి గంజాను 10,05,06,750/- కోట్లు, రూపాయల విలువ గల గంజాయి,ఆకు పొడిని పట్టుకున్నారు.సికింద్రాబాద్ పరిధిలో,74కేసులు నమోదు చేసి మే 5వ తేదీ సోమవారం, జి.ఆర్.పి,సికింద్రాబాద్ జిల్లా 2,010.135 కిలోల గంజాను నాశనం చేశారు.పూర్తి వివరాలు చూసినట్టయితే.1) సికింద్రాబాద్ అర్బన్ డివిజన్ (49)కేసులలో 1,419.229 కిలోలు దీని విలువగల రూపాయలు 7,09,61.450/-),సికింద్రాబాద్ రూరల్ డివిజన్- (05 కేసులలో 100.842 కిలోలు సుమారు దీని విలువ గల రూపాయలు 50,42,100/-), కాజిపేట్ డివిజన్ -రూ .2,45,03, 200/- విలువైన 20,కేసులలో 490.064 కిలోలు)పట్టుకున్న గంజాయిని యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లోని తొక్కపూర్ గ్రామం లో ఉన్నటువంటి బైలర్ లో వేసి దహనం చేయడం జరిగింది.ఈ సందర్భంగా గంజాయి ని దహనం చేసేటప్పుడు రైల్వే డిస్ట్రిక్ట్ సికింద్రాబాద్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్,దహనం చేసే కార్యకలాపాలను ఫోటో తీయబడతాయని మరియు వీడియో గ్రాఫ్ చేయబడ తాయని చందనా దీప్తి, ఐపిఎస్,నోడల్ ఆఫీసర్ ఎస్.ఎన్.జావేద్,డి ఎస్ ఆర్ పి సికింద్రాబాద్ తెలిపారు.ఈ కార్యక్రమం లో టి,కృపాకర్ డి ఎస్ ఆర్ పి ఖాజిపెట్ ఐపిఎస్,ఐజిపి రైల్వేస్ మరియు రోడ్ సేఫ్టీ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# భూ భారతి చట్టంలో భూ సమస్యలు ఆర్డీఓ ఆద్వర్యంలో పరిష్కారం

### - కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్




**గరిడేపల్లి,మే 05(ప్రజా జ్యోతి):** ధరణి చట్టం ఉన్నప్పుడు ఏమైనా భూ సమస్యలు ఉంటే సివిల్ కోర్టు కు వెళ్లాల్సిన వచ్చేదని కానీ భూ భారతి చట్టంతో భూ సమస్యలు ఏమైనా ఉంటే ఆర్డీఓ ఆద్వర్యంలో పరిష్కారం అవుతాయని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు.సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని రాయినిగూడెంలో ఎమ్మార్వో బండ కవిత,తాళ్ళ మల్కాపురంలో డిఎఓ ఎన్. రాజేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూ భారతి రెవిన్యూ సదస్సులకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్టుగా గరిడేపల్లి మండలాన్ని ఎంచుకోవడం జరిగిందని అన్నారు.భూ సమస్యలు ఏమైనా ఉంటే దరఖాస్తు పెట్టుకుంటే ఆర్డిఓ ఆధ్వర్యంలో పరిష్కారం అవుతాయని అన్నారు.భూ భారతి చట్టం ద్వారా కొన్ని సమస్యలు తహసిల్దార్ ఆధ్వర్యంలో, మిగతావి ఆర్డీఓ ఆద్వర్యంలో జరుగుతాయని ఒకవేళ అక్కడ పరిష్కారం కానీ దరఖాస్తుల పరిష్కారం కలెక్టర్ ఆద్వర్యంలో జరుగుతాయని అన్నారు.సాదా బైనామాలు ఆర్టీవో ఆధ్వర్యంలో పరిష్కారం అవుతాయని అన్నారు.కాగా రాయినిగూడెం లో రెవెన్యూ సదస్సు లో 140 దరఖాస్తులు,తాళ్ళ మల్కాపురం గ్రామ రెవెన్యూ సదస్సులో 73 దరఖాస్తులు వచ్చాయని వాటిలో ఎక్కువ సాదాబైనామా,మిస్సింగ్ సర్వే నెంబర్ల మీద వచ్చాయని మండల తహశీల్దార్ కవిత అన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు ప్రవీణ్,రాంబాబు,జూనియర్ అసిస్టెంట్ జాన్ ఖాన్,మణి, రికార్డు అసిస్టెంట్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రం నిర్ణయం రాహుల్ గాంధీ విజయం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 05(ప్రజాజ్యోతి):**దేశవ్యాప్తంగా జనాభా లెక్కల తో పాటు కులగనణ చేపడతామని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించడం రాహుల్ గాంధీ విజయమేనని పిసిసి ఓబీసీ విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ బెంజారపు రమేష్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని ప్రకటించడం అభినందనీయమని తెలిపారు. దేశంలో చేపట్టే కులగణన లో తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు. కులగనణ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆచరణనే కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తుందని పేర్కొన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వస్తే రాహుల్ గాంధీ కులగణన చేపడతామని కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన జోడోయాత్ర ద్వారా యావత్ జాతికి దాని ప్రాముఖ్యతను తెలియపరచాడన్నారు. తమ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ స్ఫూర్తితోనే తెలంగాణలో సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కులగనణ చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. రాహుల్ గాంధీ ఎత్తుకున్న కులగణన అంశం ప్రజల్లోకి వెళ్ళటంతో కేంద్రం దిగి వచ్చి ప్రకటన చేసిందని అన్నారు. కర్ణాటక ఎన్నికల



సమయంలో కులగణన వ్యతిరేకంగా మాట్లాడిన ప్రధాని దేశ వ్యాప్తంగా కులగణను చేస్తామని ప్రకటించడం రాహుల్ గాంధీ విజయమేనని పునర ుద్ఘాటించారు. దేశ వ్యాప్తంగా చేపట్టే కులగనణ ద్వారా రాజకీయ, సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, పరంగా అవకాశాలు దక్కుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మట్టి తరలింపు పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినా:సీపీఎం నాయకులు

**చిట్యాల మే 05(ప్రజా జ్యోతి):** చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ఫాబెక్స్ పరిశ్రమకు అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మల్ల%శీ% మహేష్ ఆరోపించారు. అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం నల్లగొండ కలెక్టరేట్ కార్యాలయంలో గ్రీవెన్స్ డేలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి ఆయన ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా మట్టితోవ్వకాలను చేపడుతున్నారని ఆయన అన్నారు కొద్దిపాటి తవ్వకాల అనుమతులు తీసుకొని అక్రమంగా మట్టిని తొవ్వకం చేస్తున్నారని ఆయన అన్నారు. గ్రామంలో పర్యావరణంకు దెబ్బతినే విధంగా మట్టిని అక్రమంగా తరలిస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవటం లేదని వారు కలెక్టర్ కు వివరించారు. వెంటనే మట్టి తరలింపును నిలిపి వేయాలని ఆయన కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో ఆ గ్రామ సీపీఎం పార్టీ నాయకులు



దేశపోయిన నర్సింహ్మా, అర్రూరీ శంభయ్య తదితరులు పాల్గొన్నారు.

# వల్లభాపురంలో సంఘం డైరీఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం



**నిడమనూరు,మే 05(ప్రజాజ్యోతి):** మేలు రకమైన పశువుల ఎంపిక చేసుకోవాలని తెలంగాణ జోనల్ హెడ్ కే .నాగ ప్రభు అన్నారు.సోమవారం నిడమనూరు సంఘం బల్క్ మిల్క్ కూలర్ పరిధిలో గల వల్లభాపురంలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని తెలంగాణ జోనల్ హెడ్ కే .నాగ ప్రభు హాజరై ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ లాభసాటి పశుపోషణ కోసం, మేలు రకమైన పశువుల ఎంపిక చేసుకోవాలన్నారు,గేదె ఈన మూడు నాలుగు నెలల్లో కృత్రిమ గర్భధారణ ద్వారా గర్భం దాల్చాలి అన్నారు. పశువుల మేత విషయంలో అధిక శాతం కాండము కలిగిన పచ్చి గడ్డి ఉండాలి అన్నారు.ఐదు నెలలకు ఓసారి ప్రతి గేదెకు నట్టల నివారణ మందులు వాడాలి. సీజనల్ గా వచ్చే వ్యాధులను సకాలంలో టీకాలు ఇప్పించాలన్నారు. తద్వారా పశు సంపదను కాపాడుకోవాలని తెలిపారు.ఈ శిబిరంలో 100పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి తగు మందులను అందజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసాద్ , డాక్టర్ ఆనంద్ ,డాక్టర్ హర్షవర్ధన్ , ప్లాంట్ మేనేజర్ పత్తిపాటి నాగరాజు , ఫీల్డ్ సూపర్వైజర్ జొన్నలగడ్డ వెంకట్రామిరెడ్డి , పాడిరైతులు చిమట రాంబాబు,ఈశం రాజు, కృష్ణారెడ్డి, నన్నెబోయిన రాములు ,మెన్ సైదయ్య, ఎం కోటయ్య, నాగయ్య, మెన్ సూరయ్య,తదితరులు ,పాల్గొన్నారు.



# ప్రజల కోసం నిరంతర పోరాటం: జిట్టా నగేష్



**చిట్యాల మే 05(ప్రజా జ్యోతి)** కమ్యూనిష్టు లకు సీట్లు, ఓట్లు తగ్గినా, పదవులు, అధికారం లేకున్నా నిరంతరం ప్రజల కోసం పని చేస్తారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు.చిట్యాల మున్సిపల్ పరిధిలోని శివనేనిగూడెం గ్రామంలో ఆదివారం నాడు రాత్రి సిపిఎం ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సిపిఎం జెండాలను నగేష్, అవిశెట్టి శంకరయ్య లు ఆవిష్కరించి, సభలో మాట్లాడారు.కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను అవలంబించే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై అన్ని వర్గాల ప్రజలను సమీకరించి పోరాడాలని కోరారు.సిపియం మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి పాలమాకుల అర్జున్, నాయకులు చొప్పరి లింగయ్య, వంగూరి శంకరయ్య, పోతులూరి, గుండాల యాదయ్య, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.ముందుగా గ్రామంలో మేడే ర్యాలీ నిర్వహించారు.

## అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**-సీపీఎం అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్.**

**- అడ్డగుడూర్ మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇవ్వడం విడురం**

**అడ్డగూడూర్ మే 5 (ప్రజా జ్యోతి )** అడ్డగుడూర్ మండల కేంద్రంలో సోమవారం నాడు విలేకరుల సమావేశం లో సీపీఎం అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ అడ్డగుడూర్ మండల వ్యాప్తంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకుండా కేవలం సొంతం పార్టీ నేతలకు ఇండ్లు ఇవ్వడాన్ని సీపీఎం పార్టీ గా ఖండిస్తున్నం.ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే నాయకులు పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించకుండా కేవలం భజన పరులకు సంక్షేమ పథకాలు అందించడంలో ఏంటి ఆంతర్యం అన్ని అన్నారు.పేదలకు ఇళ్లు అందించకపోతే మండల వ్యాప్తంగా ఆందోళన కార్యక్రామలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో రచకొండ రవి,విద్యార్థి జనసమితి నాయకులు దప్పు గోపి,ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.



## మైనర్లకు వాహనాలు ఇవ్వరాదు: సిఐ కైకూరి నాగరాజు

### ద్వీచక్ర వాహనాల తనిఖీలు



**చిట్యాల మే 05(ప్రజా జ్యోతి):** చిట్యాలలో నార్కట్పల్లి సిఐ కె నాగరాజు, చిట్యాల ఎస్ఐ ఎన్ ధర్మా సోమవారం చిట్యాల పట్టణంలో నాకబందిని నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారిపై పట్టణంలోని పలు వీధుల్లో నెంబర్ ప్లేట్లు లేకుండా, తగిన రిజిస్ట్రేషన్ ధ్రువీకరణ పత్రాలు లేకుండా తిరుగుతున్న వాహనాలను తనిఖీలు చేశారు. సందర్భంగా సిఐ మాట్లాడుతూ నంబరు పెట్లు లేకుండా తిరుగుతున్న ఇరవై ద్వీచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. మైనర్లకు వాహనాలను ఇవ్వరాదని. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించరాదని ఆయన హెచ్చరించారు. రహదారులపై వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నిషేదిత ప్లాస్టిక్ కవర్లు వాడితే కఠిన చర్యలు: శ్రవణ్



**చిట్యాల మే 05(ప్రజా జ్యోతి):** చిట్యాల మున్సిపాలిటి పరిధిలోని పలు వ్యాపార, దుకాణాలలలో నిషేధించిన ప్లాస్టిక్ కవర్లను వాడవద్దని చిట్యాల మున్సిపల్ శానిటరీ ఇన్పెక్టర్ శ్రావణ్ పేర్కొన్నారు. చిట్యాల మున్సిపాలిటీలోని పలు వ్యాపార దుకాణ, సముదాయాలలో సోమవారం ఆయన ఆకస్మీకంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు దుకాణాలలో వాడుతున్న నిషేదిత ప్లాస్టిక్ కవర్లను గుర్తించి, వారికి జరిమానాలను విధించారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తున్నట్లుయితే వారికిపై చర్యలున్నాంటయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ సురేష్, జవాన్ ప్రణిత్ పాల్గొన్నారు.

## రణబోతు వెంకటరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శ.



**పెన్ పహాడ్ మండలం మే 5 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని చీదేళ్ల రణబోతు శ్రీనివాసరెడ్డి సోదరుడు, వెంకట్ రెడ్డి 01-05-2025 న అనారోగ్యంతో మరణించారు.ఈరోజు చీదెళ్ళ గ్రామంలోని వారి నివాసానికి తెలంగాణ పర్యాటక అభివృద్ధి చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి వెళ్లి వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట మాజీ కౌన్సిలర్లు వల్దాస్ దేవేందర్,తండు శ్రీనివాస్ గౌడ్ పట్టణ కాంగ్రెస్ నాయకులు పిల్లల రమేష్ నాయుడు,కర్ణాకర్ రెడ్డి, మండల నాయకులు బెల్లంకొండ శ్రీరాములు,గుర్రం అమృతారెడ్డి,యాట ఉపేందర్, కుందూరు వెంకటరెడ్డి, సుదిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, ముదిరెడ్డి రంగారెడ్డి,నగేష్ నాయక్,దాసరి మట్టయ్య,వాసా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.